TGTEL/26/A7716

ఉద్యమ పోరు

ప్రతి పదం పోరాట కదం

UDYAMA PORU

వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 27 | సోమవారం | 12.10.2026 | పేజీలు : 8 | వెల : 3 /- | ఎడిటర్ - బండారి సుమంత్

భాగ్యనగరంలో డ్రైవర్‌లెస్ ట్యాక్సీలు.. మెట్రో స్టేషన్ నుంచే గమ్యస్థానానికి!

- హైదరాబాద్‌లో 40 కి.మీ. మేర పాడ్ ట్యాక్సీ నెట్‌వర్క్ ప్రతిపాదన
- ఐటీ కారిడార్, సచివాలయం పరిసరాల్లో ఏర్పాటుకు ప్రణాళిక
- సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యాసాధ్యాల నివేదికను వివరించిన అధికారులు

2

పండగ సేల్‌కు అదిరిపోయే ఆరంభం.. రెండ్రోజుల్లోనే రూ. 24,000 కోట్ల వ్యాపారం!

- స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్‌పై కస్టమర్ల ఆసక్తి
- మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్లదే అగ్రస్థానం
- రెండో స్థానంలో నిలిచిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్

2

70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు.. హైదరాబాద్‌లో ఇద్దరి అరెస్ట్

- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్
- ఈ ఖాతాల ద్వారా రూ.70 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు గుర్తింపు
- దేశవ్యాప్తంగా 450 సైబర్ కేసులతో ఈ అకౌంట్లకు సంబంధం

2

కొవిడ్ తరహాలో యాక్షన్ ప్లాన్

- ఎల్‌నినోపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష..

- ఎల్‌నినో ముప్పుపై సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- కొవిడ్ తరహాలో పకడ్బందీ కార్యాచరణకు ఆదేశం
- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక దృష్టి
- ప్రజల్లో విస్తృత అవగాహనకు పిలుపు

ఉద్యమపోరు, హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని ముందుగానే గుర్తించి, సమర్థంగా ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు కీలక అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది జూన్ వరకు నీరు, వ్యవసాయం, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయకపోతే భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కొవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొన్న తరహాలోనే ఎల్‌నినోతో తలెత్తే సమస్యలనూ ......

2

సిరిసిల్ల జేఎన్టీయూ సమస్యలపై దృష్టి పెట్టండి

- వెంటనే కొత్త క్యాంపస్‌ను నిర్మించండి
- 20021లోనే రూ.402 కోట్లతో పరిపాలనా అనుమతులొచ్చాయి
- అప్పటిదాకా ప్రస్తుత క్యాంపస్‌లోనే కొనసాగించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి కీలక ప్రసంగం చేయనున్న కేటీఆర్ .

ఉద్యమపోరు, హైదరాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కళా శాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన ..

2

వరాల వరద కేసీఆర్.. కరువు దరువు కాంగ్రెస్

- నదుల్లో నీళ్లున్నా ఎత్తిపోయలేని అసమర్థ ప్రభుత్వమిది
- కొత్తవి వద్దు, ఉన్నవి రద్దు.. ఇదే కాంగ్రెస్ పాలన తీరు
- జిల్లాల పునర్విభజనతో ప్రగతి ముద్ర వేసిందు కేసీఆర్
- సిద్దిపేట జిల్లా దశాబ్ది ఉత్సవాల ముగింపు సభలో మాజీ మంత్రి హరీశ్

2

హైదరాబాద్‌లో మరో భారీ ప్రాజెక్ట్..

50 అంతస్తులతో 'మై హోమ్ వ్యోమ'

- నానక్‌రాంగూడలో 'మై హోమ్ వ్యోమ' పేరుతో కొత్త ప్రాజెక్ట్
- 50 అంతస్తులతో 12 టవర్లలో 2,360 అపార్ట్‌మెంట్లు
- దాదాపు 83 శాతం విస్తీర్ణం ఓపెన్ స్పేస్‌కే కేటాయింపు
- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ హబ్స్‌కు సమీపంలో నిర్మాణం

2

జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా..?

- సీజేపీ నేత సౌరవ్ దాస్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఢిల్లీలో కొనసాగుతున్న ఆందోళనలు
- నిరసనలను అణిచివేసేందుకు నక్సల్, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా బలగాల తరలింపు
- ఢిల్లీని కంటోన్మెంట్‌గా మార్చేశారని కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర ఆరోపణ
- సామాన్యులను ఇబ్బంది పెట్టి ఉద్యమంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వ కుట్ర

ఉద్యమపోరు, గజ్వేల్ : ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ చేపట్టిన నిరసనలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీశాయి. ఈ నిరసనలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా దళాలను ఢిల్లీకి తరలించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆదివారం ఆరోపించింది. ఢిల్లీని ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారని తీవ్రంగా విమర్శించింది. నివారణ అరెస్టు తర్వాత కోర్టు నుంచి విడుదలైన సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. "ఒక్క వ్యక్తిని కాపాడేందుకు దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ఎందుకు కాపాడుతున్నారు? 2024 ఎన్నికలకు సంబంధించి లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన తీరుపై ఆయనకు ఏమైనా రహస్యాలు తెలుసా?" అని సౌరవ్ దాస్ ...

2

ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ

2

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
సోమవారం 12.10.2026

కొవిడ్ తరహాలో యాక్షన్ ప్లాన్...

ఎల్‌నినోపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష..

మొదటిపేజీ తరువాయి.. అధిగమించేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ సమస్యలు తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.అవసరమైతే విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు ముఖ్యమంత్రి. అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన అంశమని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. విద్యుత్‌పై ఆధారపడే పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించి నీరు, విద్యుత్ పొదుపులో వారిని భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించి, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రేవంత్ స్పష్టం చేశారు.

సిరిసిల్ల జేఎన్టీయూ సమస్యలపై దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి.. జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నదని ఆదివారం ఒక ప్రకటనలో గుర్తుచేశారు. తమ ప్రభుత్వ హయాంలో మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమి కేటాయించామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభంకాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతున్నదని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేట్ భవనానికి తరలించే ప్రతిపాదనల వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలను నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. ఈ నేపథ్యంలో మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు చుట్టుపకల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి.. నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

పండగ సేల్‌కు అదిరిపోయే ఆరంభం..
రెండ్రోజుల్లోనే రూ. 24,000 కోట్ల వ్యాపారం!

మొదటిపేజీ తరువాయి.. భారత్‌లో పండగ సీజన్ షాపింగ్ సందడి మొదలైంది. ప్రముఖ ఈ-కామర్స్ వేదికలు ఫెస్టివల్ సేల్స్‌కు అదిరిపోయే ఆరంభాన్ని అందుకున్నాయి. సేల్ ప్రారంభమైన తొలి రెండు రోజుల్లోనే సుమారు రూ. 24,000 కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదిక వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లకు వినియోగదారులు భారీగా ఆసక్తి చూపారు. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, అజియో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు తొలి రెండ్రోజుల్లో 2.5 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 24,200 కోట్లు) స్థూల సరుకుల విలువను (GMV) నమోదు చేశాయి. ఈ రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా సుమారు 6 నుంచి 6.5 కోట్ల మంది వినియోగదారులు షాపింగ్ చేయగా, 8 నుంచి 9 కోట్ల ఆర్డర్లు పెట్టినట్లు అంచనా. ఈ అమ్మకాల విలువ సాధారణ రోజువారీ వ్యాపారంతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు అధికం కావడం గమనార్హం. మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్లదే సింహభాగం. మొత్తం జీఎంవీలో 38 నుంచి 40 శాతం వాటాతో ఇవి అగ్రస్థానంలో నిలిచాయి. వీటి విలువ సుమారు రూ. 9,100 కోట్ల నుంచి రూ. 9,600 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్మార్ట్‌ఫోన్ల తర్వాత కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ రెండో అతిపెద్ద విభాగంగా నిలిచింది. మొత్తం అమ్మకాల్లో ఈ విభాగం 25-27 శాతం వాటాను (రూ. 6,000-6,500 కోట్లు) సొంతం చేసుకుంది. ముఖ్యంగా టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, ఏసీల వంటి పెద్ద ఉపకరణాల అమ్మకాలు జోరుగా సాగాయి. టీవీల విభాగంలో టీసీఎల్, ఎల్జీ, శాంసంగ్, షావోమి వంటి బ్రాండ్లకు చెందిన 55-అంగుళాల మోడళ్లకు అధిక డిమాండ్ కనిపించింది. మరోవైపు, ఫ్యాషన్ ఉత్పత్తుల అమ్మకాలు కూడా గణనీయమైన వృద్ధిని కనబరిచాయి. మొత్తం అమ్మకాల్లో 15-18 శాతం వాటాతో (రూ. 3,630-4,350 కోట్లు) ఈ విభాగం నిలిచింది. ముఖ్యంగా టైర్-2, చిన్న పట్టణాల్లో పండగ దుస్తులకు డిమాండ్ పెరగడంతో, సాధారణ రోజులతో పోలిస్తే అమ్మకాలు మూడు నుంచి ఐదు రెట్లు అధికంగా నమోదయ్యాయి. భవిష్యత్తులో ధరలు పెరుగుతాయనే అంచనాలతో వినియోగదారులు ఈ సేల్‌లో కొనుగోళ్లకు మొగ్గుచూపినట్లు నివేదిక విశ్లేషించింది.

వరాల వరద కేసీఆర్.. కరువు దరువు కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి.. నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి వల్లే రాష్ట్రం ప్రగతి పథాన పయనించిందని, సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కేసీఆర్ వేసిన పునాదే కారణమని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పష్టంచేశారు. చరిత్రలో ఒకసారి ఏర్పడే జిల్లా హోదా, ఒకసారి వచ్చే రైలుమార్గం, సాగునీటి ప్రాజెక్టుల వంటి విజయాలు సిద్దిపేట అభివృద్ధిలో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఈ విజయాల వెనుక కేసీఆర్ కృషి ఎంతగానో ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రైతులు, యువత, విద్యార్థులు, పేదల సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టంచేశారు. సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన మూడు రోజుల దశాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి హరీశ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో హరీశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు బ్రేకులు వేసి, ప్రాజెక్టులను రద్దు చేయడం, రైతులను కష్టాల్లోకి నెట్టడం తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, విద్యుత్తు ఉత్పత్తి చేయలేక, సాగునీటి ప్రాజెక్టుల మోటర్లు నడుపలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ పాలనలో ఐదేండ్లలోనే అనేక ప్రాజెక్టులు పూర్తిచేశారని, కాలువలు నిండుగా ప్రవహించడం, భూగర్భజలం పెరిగి, సాగుకు 24 గంట ల విద్యుత్తు అందడంతో వ్యవసాయ రంగ ము ఖచిత్రం మారిందని గుర్తుచేశారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైందని, కరెంటు కోతలతో మోటర్లు కాలిపోతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో మరో భారీ ప్రాజెక్ట్.. 50 అంతస్తులతో 'మై హోమ్ వ్యోమ'

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ 'మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్' మరో భారీ లగ్జరీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. నగరంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ సమీపంలోని నానక్‌రాంగూడలో 'మై హోమ్ వ్యోమ' పేరుతో ఈ ప్రతిష్ఠాత్మక నివాస సముదాయాన్ని నిర్మిస్తోంది. పశ్చిమ హైదరాబాద్‌లో ప్రీమియం గృహాలకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యాధునికంగా రూపొందించారు. సుమారు 22.34 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో 50 అంతస్తుల ఎత్తుతో మొత్తం 12 హై-రైజ్ టవర్లను నిర్మించనున్నారు. వీటిలో మొత్తం 2,360 అపార్ట్‌మెంట్లు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో 859 మూడు పడకగదుల ఫ్లాట్లు, 1,501 నాలుగు పడకగదుల ఫ్లాట్లు ఉన్నాయి. ప్రాజెక్టు విస్తీర్ణంలో దాదాపు 83 శాతం భూమిని బహిరంగ ప్రదేశాల (ఓపెన్ స్పేస్) కోసం కేటాయించడం గమనార్హం. ఇక్కడి నివాసితుల కోసం లక్ష చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో రెండు క్లబ్‌హౌస్‌లు, ఫిట్‌నెస్ సెంటర్లు, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, యోగా, ధ్యానం కోసం ప్రత్యేక ప్రాంగణాలు, చిన్నారుల ఆటస్థలాలు, జాగింగ్ ట్రాక్‌ల వంటి అత్యాధునిక వసతులను కల్పిస్తున్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ వంటి ప్రధాన ఐటీ కారిడార్లు, ఔటర్ రింగ్ రోడ్‌కు అతి సమీపంలో ఉండటం ఐటీ ఉద్యోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ రెరాలో P02400010883 నంబర్‌తో రిజిస్టర్ అయింది. ప్రాజెక్ట్ మొత్తాన్ని 2031 జూన్ 27 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, కొన్ని టవర్లను 2031 ఫిబ్రవరి 27 నాటికే అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందించారు.

జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా..?

- సీజేపీ నేత సౌరవ్ దాస్

మొదటిపేజీ తరువాయి.. ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సీఈసీ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఈ నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "గత కొన్ని రోజులుగా ఢిల్లీ నగరాన్ని మొత్తం ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారు. నిరసనలను అడ్డుకునేందుకు నక్సల్ ప్రాంతాలు, బెంగాల్, కశ్మీర్ నుంచి ప్రత్యేక దళాలను, సరిహద్దుల నుంచి బీఎస్‌ఎఫ్ సిబ్బందిని విమానాల్లో తరలించారు. దాదాపు 30,000 నుంచి 40,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు" అని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సౌరవ్ దాస్ అన్నారు. "ఆందోళనకారులపై ప్రజల్లో వ్యతిరేకత సృష్టించేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మెట్రో స్టేషన్లు మూసివేయడం, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రైళ్లను నిలిపివేయడం, దుకాణాలను బలవంతంగా మూయించడం వంటి చర్యలతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. కానీ, ప్రభుత్వం పొరబడుతోంది. యువతపై జరుగుతున్న ఈ దౌర్జన్యాన్ని దేశమంతా గమనిస్తోంది" అని పేర్కొన్నారు. తమను అరెస్టు చేసే సమయంలో ఎలాంటి అధికారిక నోటీసులు ఇవ్వలేదని, ఫోన్లను స్వాధీనం చేసుకుని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు హ్యాక్ చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఢిల్లీలో మెట్రో, రైల్వే సేవలను సాధారణ స్థితికి తీసుకురావాలని, ఇంటర్నెట్ కనెక్టివిటీకి అంతరాయం కలిగించవద్దని సుప్రీంకోర్టు అధికారులను ఆదేశించడాన్ని సీజేపీ న్యాయ వ్యవహారాల అధిపతి రత్న సింగ్ స్వాగతించారు. అయితే, కోర్టు ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతాయో చూడాలని ఆమె అన్నారు.

భాగ్యనగరంలో డ్రైవర్‌లెస్ ట్యాక్సీలు.. మెట్రో స్టేషన్ నుంచే గమ్యస్థానానికి!

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు, లాస్ట్ మైల్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కొత్త రవాణా వ్యవస్థపై దృష్టి సారించింది. మెట్రో స్టేషన్‌లో దిగగానే నేరుగా గమ్యస్థానానికి చేర్చే పాడ్ ట్యాక్సీ (పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ - పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఐటీ కారిడార్, సచివాలయం పరిసర ప్రాంతాల్లో మొత్తం 40.82 కిలోమీటర్ల మేర ఈ నెట్‌వర్క్‌ను నిర్మించాలని ప్రతిపాదిస్తూ హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ కి ఒక నివేదిక సమర్పించారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో, లీ అసోసియేట్స్ సంస్థ రూపొందించిన సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదికను అధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెట్‌వర్క్‌ను ప్రధానంగా నాలుగు కారిడార్లలో ప్రతిపాదించారు. అవి.. కూకట్‌పల్లి-రాయదుర్గం (7.62 కి.మీ.), రాయదుర్గం-నాలెడ్జ్ సిటీ (12.83 కి.మీ.), రాయదుర్గం/హైటెక్ సిటీ-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ (14.01 కి.మీ.), సచివాలయం-ఎన్టీఆర్ మార్గ్ (6.36 కి.మీ.). ఈ ప్రాజెక్టు పూర్తయితే 2030 నాటికి రోజుకు 5.42 లక్షల మంది, 2050 నాటికి 20.31 లక్షల మంది ప్రయాణిస్తారని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో దేశంలోనే తొలి పాడ్ ట్యాక్సీ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది. ఈ ప్రతిపాదనపై స్పందించిన సీఎం రేవంత్, నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పీఆర్‌టీఎస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో దీన్ని అనుసంధానించాలని సూచించారు. ప్రపంచంలోని ఉత్తమ పీఆర్‌టీఎస్ వ్యవస్థలను అధ్యయనం చేసి, పనులను త్వరగా ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. ఈ వ్యవస్థలో డ్రైవర్లు లేకుండా ఎలివేటెడ్ ట్రాక్‌లపై నడిచే చిన్న పాడ్‌లు (3 నుంచి 6 మంది సామర్థ్యం) ఉంటాయి. అయితే, ప్రాజెక్ట్ మొత్తం వ్యయం, టికెట్ ధరలు, నిర్మాణ గడువు వంటి వివరాలు ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు.. హైదరాబాద్‌లో ఇద్దరి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి.. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదలె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు. ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66C, 66D లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ తెలిపారు. తమ సంపాదన సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు నిందితులు చెప్పారన్నారు. ప్రధాన నిందితుడు రమేష్ గతంలో కర్ణాటకలోని బీదర్‌లో నివసించి, ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాద్‌కు వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సైబర్ నేరగాళ్లతో పరిచయాలు పెంచుకున్నాడు. పరారీలో ఉన్న మరో నిందితుడితో కలిసి రామాంతపూర్ పరిసరాల్లోని విద్యార్థులు, డెలివరీ పార్ట్‌నర్లకు కమిషన్ ఆశ చూపి, వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిపించాడు. ఇలా సేకరించిన దాదాపు 70 అకౌంట్లకు సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను హరియాణాలోని సైబర్ నేరగాళ్లకు కొరియర్ ద్వారా పంపేవాడు. రెండో నిందితుడైన అనిల్, రమేశ్ నుంచి కమిషన్ తీసుకుని మూడు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వాటి వివరాలను అతనికి అందజేశాడు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడితో పాటు ప్రధాన సైబర్ ముఠా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యం : చల్లా ధర్మారెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రుల్లో తీవ్ర వ్యతిరేకత.
- ఓటరు నమోదుపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలి.
- గవిచర్లలో బీఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశం

ఉద్యమపోరు, సంగెం, అక్టోబర్ 11 : రాబోయే వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సంగెం మండలం గవిచర్ల గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లే కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నిరాశకు గురిచేసిందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఐక్యంగా పనిచేస్తూ పార్టీ విధానాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రుల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించి, ఎన్నికల నాటికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగితే వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయమని చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,క్లస్టర్,గ్రామాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

ఫ్యాషన్ & లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన చల్లా ధర్మారెడ్డి..

ఉద్యమ పోరు, హనుమకొండ, అక్టోబర్ 11 : హనుమకొండ హంటర్ రోడ్‌లోని వేద కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ & లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వివిధ స్టాళ్లను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ రంగాల్లో వస్తున్న నూతన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఎగ్జిబిషన్లు వ్యాపారవేత్తలకు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసుకునేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకులు భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

గందే సత్యానందంని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

ఉద్యమ పోరు, పరకాల, అక్టోబర్ 11 : పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుంకుమేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు తండ్రి గందే సత్యానందం ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యానందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలివాడలో కాస్లర్ గోవిందుని పరామర్శించిన అజ్మీర్ శ్యామ్ నాయక్

ఉద్యమ పోరు, ఆసిఫాబాద్, అక్టోబర్ 11 : ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని తెలివాడ గ్రామంలో కాస్లర్ గోవిందు ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలతో ఆప్యాయంగా మెలగడం నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా కాస్లర్ గోవిందు తో తమకున్న అనుబంధాన్ని నాయకులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి విశ్వనాథ్ పాల్గొని కాస్లర్ గోవిందు తో మాట్లాడి ఆయన యోగక్షేమాలను తెలుసుకున్నారు.

రెబ్బెన మండల, గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అజ్మీరా శ్యామ్ నాయక్

ఉద్యమ పోరు, రెబ్బెన, అక్టోబర్ 11 : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకు డు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. నాయ కులు, కార్యకర్తల ఐక్యతే పార్టీకి బలమని, అందరూ సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అజ్మీరా శ్యామ్ నాయక్ గారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో DCC జిల్లా అధ్యక్షురాలు అత్రం సుగుణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్ విశ్వనాథ్, మాజి సర్పంచ్ కాశన్నా, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి గౌడ్, దుర్గం దేవాజీ, చిన్న సోమశేఖర్, ఎస్సీ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ డోంగ్రి నిలయ, జిల్లా ఉపాధ్యక్షుడు రత్నమానంద్, అసెంబ్లీ ప్రెసిడెంట్ జాడి ప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ చారి, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు దుబ్బా నాయక్, బలరాం నాయక్, సాంబ గౌడ్, టిల్లు రవి, ప్రభాకర్, శంకర్, ఈశ్వర్ నాయక్, సుబ్బారావు, శ్రీనివాస్, సృజన్, తిరుపతి, కిషోర్, బాబా, జహురుద్దీన్, రాజేష్, భార్గవ్ గౌడ్, గుండ రవి గౌడ్, కాశయ్య, మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, పద్మ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తెకం

భీమేష్, మండల ఉపాధ్యక్షుడు జటాంగుల సంజయ్, మండల కోఆర్డినేటర్ రవి, మండల ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ పస్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ లో ఘనంగా ప్రారంభమైన 12వ తెలంగాణ స్టేట్ సబ్-జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ - 2026

ఉద్యమ పోరు, కొమరం భీమ్ ఆసిఫాబాద్, అక్టోబర్ 11 : కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని TW మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (గర్ల్స్) – ఆసిఫాబాద్ వేదికగా 12వ తెలంగాణ స్టేట్ సబ్–జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ – 2026 ఘనంగా ప్రారంభమైంది. ఈ ఛాంపియన్ షిప్ ను ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడి దశాబ్ది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు జరగడం సంతోషంగా ఉందని, క్రీడాకారులకు తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. గిరిజన ప్రాంతమైన ఆసిఫాబాద్ లో ఇలాంటి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరగడం వల్ల ఇక్కడి క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వందలాది మంది సబ్–జూనియర్ అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, విజేతలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభిస్తుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారులు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
సోమవారం 12.10.2026

బయ్యి బాలమల్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ఉద్యమ పోరు, నర్సంపేట, అక్టోబర్ 11 : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గం నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో ఆర్మీ జవాన్ బయ్య గణేష్ ముదిరాజ్ తండ్రి మత్స్య శాఖ డైరెక్టర్ బయ్య బాలమల్లు దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజక వర్గ ఇంచార్జ్ మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని బాలమల్లు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, ఉప సర్పంచ్ ఈర్ల నాగరాజు ముదిరాజ్, బీసీ సంఘం నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, నీరటి నాగరాజు, ఈర్ల రామ్మూర్తి, బోనగిరి రాజు, పాండవుల నర్సింగం, బయ్య సతీష్, వేమ స్వామి, రాజు, రాము, సతీష్, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద గిరిజన విద్యార్థిని చదువుకు కేటీఆర్ ఆర్థిక భరోసా

- వీరాపూర్‌కు చెందిన శృతికి రూ.50 వేల సాయం
- ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

ఉద్యమపోరు, ములుగు జిల్లా / తాడ్వాయి, అక్టోబర్ 11 : పేదరికం కారణంగా ఉన్నత విద్యకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ గిరిజన విద్యార్థినికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన పెనుక శృతి ఉన్నత చదువుల కోసం చేసిన విజ్ఞప్తికి స్పందించి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. పేదరికం తన చదువుకు అడ్డంకిగా మారుతోందంటూ శృతి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చేసిన విజ్ఞప్తిపై కేటీఆర్ స్పందించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శృతి కుటుంబానికి ఉన్నత విద్య ఖర్చులు భరించడం భారంగా మారింది. అయినప్పటికీ పట్టుదలతో చదివిన ఆమె కొడంగల్ వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యలో పట్టా కోర్సు ప్రవేశం పొందింది. అయితే చదువును కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో సాయం కోరింది. కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శృతి కుటుంబాన్ని స్వయంగా కలిసి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం శృతితో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి ఆమెకు ధైర్యం చెప్పారు. చదువు గురించి ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ముందుకు సాగుతూ బాగా చదువుకోవాలని భరోసా ఇచ్చినట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో తనలాంటి పేద విద్యార్థులకు సహాయం చేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. తమ కుమార్తె చదువుకు ఆర్థిక సాయం అందించడంతో పాటు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన కేటీఆర్‌కు, కుటుంబాన్ని కలిసి సాయం అందించిన లక్ష్మణ్ బాబుకు శృతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు, ఎండీ ఖాజా పాషా, కర్ర రవీందర్, పులుసం పురుషోత్తం, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ దన్నపునేని కిరణ్, రఫిక్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, వావిలాల ముత్తయ్య, కొండాయి చిన్ని, తాళ్లపెల్లి మోహన్, బాస శరత్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ స్పెషల్ ట్రైన్‌ను రెగ్యులరైజ్ చేస్తూ, బతుకమ్మ ఎక్స్‌ప్రెస్‌గా నామకరణం చేయండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



Dr. PALVAI HARISH BABU
MS (Ortho) DNB (Ortho)
MLA, Sirpur - 001
TELANGANA LEGISLATIVE ASSEMBLY

Mobile : 9502781218
Email : harishpalvai@gmail.com

Lr.No.227/2026/HYD/MLA-Sirpur, dated: 11/10/2026

Shri G. Kishan Reddy Garu,
Namaste,

Sub: Regularisation of Bathukamma Special Express Train No. 07711/07712 from Secunderabad Jn-Sirpur Kagaznagar - Hyderabad-Naming it as Bathukamma Express- Request - Regarding.

This is to bring to your kind notice that a special train with No.07711/07712 Secunderabad Jn-Sirpur Kagaznagar-Hyderabad has been launched by South Central Railway in view of Bathukamma, Navratri and Dasara from 09/10/2026 to 25/10/2026. This special train has received huge response and is running by full booking and also has a huge waiting list for the passengers.

I request you to take cognizance of the matter and continue this special train till Diwali festival so that the rush in this route especially Kazipet Jn, Jammikunta, Ramagundem, Mancherial, Bellampally and Sirpur Kagaznagar is cleared.

Also, when Shri Bandaru Dattatreya Garu was the MoS during Vajpayee ji government, has launched a new train from Secunderabad Jn to Sirpur Kagaznagar named Telangana Express (now called Kagaznagar SF Express) Train No.12757/12758. This was a huge hit and people still remember him for having launched a regular train in this route.

Keeping in view the huge demand and already existing triple line and the proposed multi tracking in this route, I request you to impress upon the railway authorities to regularize this train and name it aptly after Bathukamma festival as Bathukamma Superfast Express so that the cultural festival of Telangana is highlighted. This will surely bring laurels to your office and railway authorities as well.

Thanking you in anticipation,

Regards
(Dr. Palvai Harish Babu)

Shri G. Kishan Reddy Garu,
Hon'ble Minister for Coals and Mines,
Government of India,
New Delhi.

ఉద్యమ పోరు, హైదరాబాద్, అక్టోబర్ 11 : పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి, ఇటీవల బతుకమ్మ మరియు దసరా పండుగల సందర్భంగా 17 రోజుల పాటు సికింద్రాబాద్ జంక్షన్ నుండి సిర్పూర్–కాగజ్‌నగర్ మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నందుకు సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బతుకమ్మను అందజేస్తూ, ఈ స్పెషల్ ట్రైన్‌ను రెగ్యులరైజ్ చేసి బతుకమ్మ ఎక్స్‌ప్రెస్ గా నామకరణం చేయడం ద్వారా తెలంగాణ పూల పండుగ బతుకమ్మకు గుర్తించినట్లు అవుతుందని తెలిపారు . ఈ విషయంపై కేంద్ర రైల్వే మంత్రిని ఒప్పించాలని కోరారు. అనంతరం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, తెలంగాణ పూల పండుగైన బతుకమ్మను గుర్తించడానికి ఈ రైలు ఒక మంచి సాధనంగా, ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రవాణా సౌకర్యంగా మిగిలిపోతుందని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రత్యేక రైలు పూర్తిగా ఓవర్‌బుకింగ్ అయి, వెయిట్‌లిస్టింగ్ ద్వారా ప్రయాణికులు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రైలును రెగ్యులరైజ్ చేసి ప్రతిరోజూ నడిపితే కాజీపేట, జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్ వంటి ఉత్తర తెలంగాణ ప్రాంతాలకు మరో డైలీ ట్రైన్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి మధుకర్ జీ, సహ ఇంచార్జ్ అభయ్ పాటిల్ జీ, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి, మల్క కొమురయ్య మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

బాధవత్ రాహుల్ కుటుంబానికి రూ.13 లక్షల పరిహారం త్వరగా అందించాలి

- వ్యాన్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌తో పాటు మరో కుమారుడికి ఉచిత విద్య కల్పించాలి
- గోర్ శిక్వాడీ, గోర్ సేన సభ్యుల డిమాండ్

ఉద్యమ పోరు, నెక్కొండ, అక్టోబర్ 11 : బుధవారం రోజున పిట్టకాయలబోడు తండాలో విద్యోదయ స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో మృతి చెందిన మూడేళ్ల బాలుడు బాధవత్ రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలని గోర్ శిక్వాడీ, గోర్ సేన సభ్యులు డిమాండ్ చేశారు. కన్నబిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలని, బాధిత కుటుంబానికి యాజమాన్యం చెప్పిన విధంగా రూ.13 లక్షల పరిహారం అందించడంతో పాటు వ్యాన్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ ద్వారా రావాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలి

బాలుడు రాహుల్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద ఘటనతో తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధ్యతాయుతంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

మరో కుమారుడికి ఉచిత విద్య అందించాలి

బాధిత కుటుంబానికి పరిహారం అందించడంతో పాటు కుటుంబంలోని మరో కుమారుడికి విద్యోదయ స్కూల్ యాజమాన్యం ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల వాహనాల నిర్వహణ, డ్రైవర్ల అప్రమత్తత, చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోర్ గావణ్య బోడ కిషన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న రాథోడ్, మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బాధవత్ రాహుల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ వంతుగా అండగా ఉంటామని వారు తెలిపారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉద్యమ పోరు, వరంగల్, అక్టోబర్ 11 : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుటుంబ సమేతంగా ఆదివారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆలయ పరిపాలన విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి

ఆలయంలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు.

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
సోమవారం 12.10.2026

బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు..

- భక్తులతో కిటకిటలాడిన పూజా కార్యక్రమం
- హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు..
- పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

ఉద్యమ పోరు, నర్సంపేట, అక్టోబర్ 11 : హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. అమ్మవారి మనోహరమైన అలంకరణ, ఆధ్యాత్మిక శోభ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పూజా ప్రాంగణం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణలు, భక్తి భావంతో పూజా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని, ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను కాపాడటంతో పాటు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయి. భక్తులు విశేషంగా పాల్గొనడం, జై మాతా దీ నినాదాలు, అమ్మవారి దివ్య అలంకరణతో ఈ కార్యక్రమం భక్తి పారవశ్యాన్ని నింపింది.

సుందరయ్య భవన్‌లో ఘనంగా సీపీఎం అధ్యయన తరగతులు

- 'నా నాగేటి సాళ్లు' పుస్తకంపై సమగ్ర చర్చ
- ఉద్యమ ప్రస్థానం, పార్టీ సిద్ధాంతాలపై కార్యకర్తలకు అవగాహన

ఉద్యమపోరు, హనుమకొండ, అక్టోబర్ 11 : హనుమకొండలోని సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్‌లో ఆదివారం అధ్యయన తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి రచించిన 'నా నాగేటి సాళ్లు (జీవితం–ఉద్యమ గమనం)' పుస్తకంపై సమగ్ర చర్చ చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పుస్తకంలోని ముఖ్యాంశాలు, రచయిత ఉద్యమ ప్రస్థానం, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా పోరాటాల ప్రాముఖ్యతను వివరించారు. నాయకులు, కార్యకర్తలకు పుస్తకంలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ సమగ్రంగా వివరించారు. సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులను అర్థం చేసుకోవడంతో పాటు సామాజిక పోరాటాలపై అవగాహన పెంపొందించుకోవాలని, పార్టీ సిద్ధాంతాలపై లోతైన అధ్యయనం చేయడం ద్వారా ఉద్యమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యకర్తల్లో అధ్యయన సంస్కృతిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రౌతుల రమేష్, బొట్ల చక్రపాణి, మంద సంపత్, గొడుగు వెంకట్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

స్వచ్ఛ కార్మికులుగా మారిన కాలనీవాసులు!

- డ్రైనేజీ శుభ్రం చేయాలంటే అదనపు డబ్బులు అడుగుతున్నారా?
- 53వ డివిజన్ లక్ష్మీ కిరణం కాలనీలో ప్రజలే చేపట్టిన శ్రమదానం

ఉద్యమపోరు, హనుమకొండ, అక్టోబర్ 11 : గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హనుమకొండలోని 53వ డివిజన్ లష్కర్ సింగారం లక్ష్మీ కిరణం కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో పాటు దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదులు చేసినా స్పందన కరువు!

కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు గత కొన్ని రోజులుగా సంబంధిత అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి పలుమార్లు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు డ్రైనేజీని శుభ్రం చేయాలంటే అదనంగా డబ్బులు ఇవ్వాలని సిబ్బంది కోరుతున్నారని కాలనీవాసులు ఆరోపించడం వివాదాస్పదంగా మారింది. ప్రజలు చెల్లిస్తున్న పన్నులకు ప్రతిఫలంగా కనీస పారిశుధ్య సేవలు కూడా అందడం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చివరకు ప్రజలే రంగంలోకి..

అధికారుల స్పందన కోసం ఎదురుచూసి విసిగిపోయిన కాలనీవాసులు సమస్య పరిష్కారానికి తామే నడుం బిగించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గునపాలు, పారలు చేతపట్టి శ్రమదానం చేపట్టారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడికను స్వయంగా తొలగించి కాలువలను శుభ్రం చేసుకున్నారు. ప్రజలకు అందించాల్సిన పారిశుధ్య సేవల కోసం కాలనీవాసులే శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించేనా?

పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించాల్సిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 53వ డివిజన్‌లో పారిశుధ్య పనులను క్రమబద్ధీకరించాలని, డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని కోరుతున్నారు. అదనపు డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అలియాబాద్‌లో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- శ్రీ కనకదుర్గ అమ్మవారికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ ప్రత్యేక పూజలు

ఉద్యమపోరు, శామీర్ పేట, అక్టోబర్ 11 : అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ గ్రామంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముద్దం సుధాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు ముద్దం రాఘవ రెడ్డి, అబ్బాగొని భాస్కర్ గౌడ్, కొంగ విఠల్, బోయిని సాయి కుమార్, సీహెచ్ వెంకటేష్‌తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నూతన సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి

ఉద్యమపోరు, షాబాద్ అక్టోబర్ 11 : వెంకటాపూర్ గేట్ సమీపంలో చిన్న సోలిపేట గ్రామానికి చెందిన ప్రహ్లాద్ రెడ్డి ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను షాబాద్ మాజీ జెడ్పీటీసీ అవినాష్ రెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెట్టిన ప్రహ్లాద్ రెడ్డి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోడకొండలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

- ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరిక
- ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటా
- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే నా లక్ష్యం

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 : మంచాల మండలం బోడకొండ గ్రామానికి చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మన రేందర్ రెడ్డి ఆధ్వర్యంలో,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకం అర్హులైన పేదకుటుంబాలకు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తాను మంచాల మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి ఒక ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోచేరిన దేవసోత్ అధీరామ్ నాయక్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రంగారెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరాం అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు జాటోత్ నాయక్ బానోత్ మోహన్ నాయక్ జాటోత్ నవీన్ నాయక్ జాటోత్ దేవారామ్ రమేష్ నాయక్ కాట్రోత్ సన్నీ రమేష్ ప్రవీణ్ పవన్ చింటూ లక్ష్మణ్ కొర్ర ప్రవీణ్ చేరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వింజ మూరు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండెమోనిమల్లేష్ ముదిరాజ్ మంచాల సహకార సంఘం డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్ బోడకొండ మాజీ సర్పంచ్ దండు నరసింహగౌడ్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రపాండు నాయక్ సపవత్ శ్రీధర్ నాయక్ సత్తితండా సర్పంచ్ తుకారాంనాయక్ జాటోత్ గుండమ్మ బాలునాయక్ సంతోష్ నాయక్ రాట్ల రాజేష్ జాటోత్ లచ్చిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

- **పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత : ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.**

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 11 : నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 275 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.2,75,31,900 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. ...రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని,ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షాదీ ముబారక్ పథకం కింద 149 మంది లబ్ధిదారులకు రూ.1,49,17,284, కళ్యాణ లక్ష్మి పథకం కింద 126 మంది లబ్ధిదారులకు రూ.1,26,14,616 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు.ఈ రెండు పథకాల ద్వారా మొత్తం 275 మంది లబ్ధిదారులకు రూ.2,75,31,900 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రైతు రుణమాఫీ,రైతు భరోసా,యువతకు ఉపాధి అవకాశాల కల్పన,సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా వుంది - రైతులు 2వ పంట వేయవద్దు.

- ప్రభుత్వ రాష్ట్ర ముఖ్య సలహాదారులు,బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి

- **రాష్ట్రంలో తాగడానికి నీళ్ళు,కొందామంటే కరెంటు దొరకడం లేదు**
- **ఈ స్థితిలో యాసంగి పంటలు ఎవరు కూడా వేయవద్దు**
- **గ్రామ గ్రామాన ప్రత్యేక కమిటీలు ఏర్పాటు**
- **నీటిని,విద్యుత్‌ను పొదుపుగా వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి**
- **పంటలు వేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే**

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 11 : తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా వుండడం వల్ల వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో వున్న ప్రధాన ప్రాజెక్టులు,రిజర్వాయర్లు,చెరువులు,కుంటల్లో కావల్సినంత నీరు నిల్వలు లేక పోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు.దీనిపై అవసరమైన కార్యచరణ అమలు చేయడానికి ముఖ్యంగా పంటలు,తాగునీరు,విద్యుత్ వంటి కీలక సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని రాష్ట్ర ముఖ్య సలహాదారులు,బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు కేవలం తాగు నీరు కోసమే ఉపయోగ పడుతుందన్నారు. అలాగే నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లేక పోవడం వల్ల రైతులు,ప్రజలు విద్యుత్‌ను సాగునీరు,తాగు నీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు.సింగూరు ప్రాజెక్టు నుండి డిసెంబర్ 2026 వరకే నీరు అందుబాటులో వున్నాయి.సింగూరు ప్రాజెక్టు క్రింద ప్రత్నమ్య మార్గాల ద్వారా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య సలహాదారులు,బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఎక్కడ కూడా నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా నీరు వృదా

కాకుండా అధికారులు వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని చెప్పారు. ఎలన◌ీనోతో రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం నెలకొందని ఈ దృష్ట్యా ఈ రబీ సీజన్లో ఎలాంటి పంటలు వేయవద్దని రైతులకు సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎల్‌నీనో పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగడానికి నీరు దొరకడం లేదు కొందామన్న విద్యుత్ దొరకడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో పంటలు వేస్తే పరిస్థితులు మరి దారుణంగా వుండే ప్రమాదం వుందని సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో అధికారులు ముఖ్యంగా సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, ఎంపిడీవోలు, ఎంఆర్ఒలు రైతులకు,ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కమిటీలు వేస్తూ గ్రామ పంచాయతీల ద్వారా దండోరా వేయించి అవగాహన కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరారు. ప్రాజెక్టులలో నీరు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయింది.ప్రస్తుతం పూర్తిగా సోలార్ విద్యుత్ ఉత్పత్తినే వాడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావాన్ని గుర్తించిన రైతులు ప్రజలు పంటలు వేయకుండా సాగునీరు,తాగునీరు పొదుపుగా వాడుకునేందుకు ప్రభుత్వానికి అధికార యంత్రాంగానికి సహకరించాలని సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

షాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా తొంట రాములు

- **జిల్లా స్థాయిలోనూ మన్మర్రి, షాబాద్ నాయకులకు కీలక పదవులు**

ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 11 : షాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా షాబాద్ గ్రామానికి చెందిన తొంట రాములు నియమితులయ్యారు. అలాగే మన్మర్రి గ్రామానికి చెందిన అంతారం నర్సింలు జిల్లా ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్‌గా, షాబాద్‌కు చెందిన చొక్కంపేట రామస్వామి జిల్లా జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు.చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ భీమ్ భరత్, ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ శ్రీధర్ నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడుపల్లి పెంటారెడ్డి, పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, ఓబీసీ నాయకుడు తమ్మలి రవీందర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సోషల్ మీడియా ప్రతినిధి సమీర్, సాయి కృష్ణ రెడ్డి, గూడూరు శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రాణాలకు ముప్పు కలగకముందే అధికారులు అన్ని అనుమతిలేని నిర్మాణాలను తనిఖీ చేసి, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త విడుదలకు చైతన్య కిరణ్ కృషి

ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 11 : కొడంగల్: బీఆర్ఎస్ పార్టీ సామాజిక మాధ్యమ విభాగం సమన్వయకర్తపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన నేపథ్యంలో చైతన్య కిరణ్ కొడంగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సీఐతో మాట్లాడి కేసు వివరాలను తెలుసుకుని, స్టేషన్‌లో ఉన్న పార్టీ కార్యకర్తను విడుదల చేయాలని కోరారు. అనంతరం జరిగిన చర్చలతో సదరు కార్యకర్త విడుదలయ్యారు.ఈ సందర్భంగా చైతన్య కిరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల కార్యకర్తలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉందన్నారు. రాజకీయ కక్షతో తప్పుడు కేసులు నమోదు చేసి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. పోలీసులు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

గుర్రంపోడులో త్రైతారాధన పై ప్రచారం.

ఉద్యమపోరు, గుర్రంపోడు, అక్టోబర్ 11 : నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగిందిమరియు త్రైతారాధన యొక్క ప్రత్యేకతను మనిషికి దైవ జ్ఞానం యొక్క ఆవశ్యకతను బోధించడం జరిగింది. సృష్టిలో దైవజ్ఞానంతో సమానమైనది ఏదీ లేదు అని శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పడం జరిగింది.ముఖ్యంగా భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయం నందు 16 వ, 17 శ్లోకాల్లో క్షర పురుషుడు, అక్షర పురుషుడు, పురుషోత్తముడు అనే జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మలు ఉన్నాయి అని చెప్పారు.బ్రహ్మయోగం, కర్మయోగం, భక్తియోగం అనే మూడు ధర్మాల గురించి తెలిపేదే త్రైతారాధన అని తెలిపారు.త్రైతారాధనతో ముక్తి అంటే ఏమిటో తెలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-నల్గొండ కమిటీ అధ్యక్షుడు,సభ్యులు పగిడిమర్రి వెంకటేశం,చంద్రమౌళి,రంగారెడ్డి,పరమేశ, సైదులు,కమలాకర,రావుల శంకర్,నాగరాజు,వెంకటమ్మ, సరిత,పార్వతమ్మ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

నూతన పోలీసు అధికారులకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

- **బదిలీపై వెళ్తున్న సీఐ నరహరికి ఆత్మీయ వీడ్కోలు**



ఉద్యమపోరు, కేశంపేట, అక్టోబర్ 11 : కేశంపేట మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ పరమేష్‌లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధికారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అ దేవిధ ంగా బదిలీపై వెళ్తున్న సీఐ నరహరికి నాయకులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. కేశంపేటలో విధులు నిర్వహించిన సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు ఆకాంక్షించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడంతోపాటు ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ విరేష్, అల్వాల్ సర్పంచ్ సురేష్‌రెడ్డి, బోధనంపల్లి సర్పంచ్ నగేష్, తొమ్మిదిరేకుల సర్పంచ్ బీసీ కవిత, కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల పెంటయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, సీనియర్ నాయకులు రఘుపతి, తుమ్మల గోపాల్, మల్లేష్, భీమయ్య, బాలోజీ, జంగయ్య, ప్రకాష్, గ్యారా సురేష్, కోడూరు నర్సింలు, లింగం, అంజయ్య, కుమార్, రూప్లా నాయక్, రాములు, ఆంజనేయులు, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలి

ఉద్యమపోరు, హనుమకొండ, అక్టోబర్ 11 : హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవి శరన్నవరాత్రి పర్వదినాలు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన వేయి స్తంభాల ఆలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ సన్నాహాలు

- అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- యువత భాగస్వామ్యంతో ఎన్నికలకు సమాయత్తం కావాలి: బీజేపీ నాయకులు

ఉద్యమపోరు, వరంగల్ తూర్పు, అక్టోబర్ 11 : వవరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశీబుగ్గలో జిల్లా ఎన్నికల సమన్వయకర్త నాగవెల్లి సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు, యువత భాగస్వామ్యం, ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు రత్నం సతీష్ షా, త్రిలోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోమాకుల నాగరాజుతో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబీసీ కులగణనపై సమరశంఖం..

శంషాబాద్ సభకు కేశంపేట నుంచి వెయ్యి మందికి పైగా

ఉద్యమపోరు, కేశంపేట, అక్టోబర్ 2 : ఓబీసీ కులగణన సాధన కోసం ఈ నెల 4న శంషాబాద్ గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ పిలుపునిచ్చారు. సభకు కేశంపేట మండలం నుంచి వెయ్యి మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కేశంపేట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కులగణన సభకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో సభకు తరలించాలని నిర్ణయించారు.ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కులగణన కీలకమైన అంశమని నాయకులు పేర్కొన్నారు. బీసీల జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అందుబాటులో ఉంటే జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలపై విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ,, ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు కేశంపేట మండలం నుంచి వెయ్యి మందికి పైగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జనసమీకరణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ అప్పా, మాజీ మండల అధ్యక్షుడు గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామాల సర్పంచులు కొండారెడ్డిపల్లి పల్లె ఆనంద్ కుమార్, అల్వాల్ సురేష్ రెడ్డి, తొమ్మిదిరేకుల బీసా కవిత, కరుణాకర్ రెడ్డి, నిర్ధవెల్లి భాస్కర్ గౌడ్, బోదనంపల్లి నగేష్, దత్తాయపల్లి భాస్కర్, మంగలిగూడ నరేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల పెంటయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, అనసూయమ్మ, కిసాన్ సెల్ అధ్యక్షుడు కోడూరు రాములు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇబ్రహీం, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, మనోహర్, ఏఎంసీ డైరెక్టర్ సాయిలు, వేములనర్వ మల్లేష్, ఆనంద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లా నాయక్, తైద్ద పార్వతలు, ప్రకాష్ గౌడ్, నాగిళ్ల భాస్కర్, గ్యార సురేష్, చేవెళ్ల నర్సింహా, జంగయ్య, రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్, యాదగిరి చారి, అంజయ్య, మల్లేష్, నరేష్, శ్రీశైలం, సచిన్, రాజేష్, బాలాజీ, సొప్పరి జంగయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తులం బంగారం ఇవ్వాల్సిందే....

కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కళ్యాణ లక్ష్మి పథకంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని,పథకం నిలిపివేస్తారనే పుకార్లు వస్తున్నాయన్నారు.దీనిపై అధికారులు,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పష్టత ఇవ్వాలన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తుందని,కనీసం హామీ ఇచ్చిన సమయంలో ఉన్న ధరకే బంగారం ఇవ్వాలన్నారు.అలాగే కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలకు నమోదు చేసుకున్న లబ్దిదారులకు తొందరగా అందజేయాలని సూచించారు.మొత్తం 275 మంది లబ్ధిదారులకు 2.75 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశ వేణు,బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,మఠం పవన్,జగదీష్ కులకర్ణి,న్యాలం సునీత రాజు,బంటు ప్రీతి ప్రవీణ్,ఇప్పకాయల సుమిత్ర కిషోర్,నాయకులు పంచరెడ్డి శ్యామ్,పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఊటీకి సమస్యల గ్రహణం!

అభివృద్ధి కోసం ఎదురుచూపులు..

- వికారాబాద్‌లో రహదారులపై ట్రాఫిక్‌తో పట్టణ ప్రజల అవస్థలు
- వర్షం పడితే రోడ్లపై నీరు.. తగ్గితే దుమ్ముతో ఇబ్బందులు
- బీజేఆర్ చౌరస్తాలో ట్రాఫిక్ కష్టాలు.
- రైల్వే గేట్ల సమస్యకు ఎప్పటికి పరిష్కారం?
- అనంతగిరి ఘాట్ రోడ్లో సూచిక బోర్డుల కరవు
- మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజల డిమాండ్

ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 11 : తెలంగాణ ఊటీగా పేరుగాంచిన అనంతగిరి కొండలకు నెలవైన వికారాబాద్ పట్టణం నిత్యం పలు సమస్యలతో సతమతమవుతోంది. వర్షాలు కురిస్తే రహదారులపై నీరు నిలిచి, వర్షాలు తగ్గిన తర్వాత పేరుకుపోయిన మట్టితో దుమ్ము ఎగసిపడుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన మురుగునీటి కాలువలు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండటంతో పాటు బీజేఆర్ చౌరస్తాలో నిత్యం పెరుగుతున్న రద్దీ ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వాహనాల రాకపోకలు అస్తవ్యస్తంగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు రైల్వే గేట్ల వద్ద ఎదురవుతున్న నిరీక్షణ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా పట్టణంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి తరహాలో వికారాబాద్‌లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుదల, పట్టణ బస్సుల రాకపోకల్లో సమయపాలనపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.అనంతగిరి కొండలను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులకు ఘాట్ రహదారిపై తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, రహదారి భద్రతను మెరుగుపరచడం కూడా ముఖ్యమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పర్యాటక ప్రాధాన్యం ఉన్న పట్టణంగా వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలంటే రహదారులు, మురుగునీటి పారుదల, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రవాణా, వైద్య సదుపాయాలపై సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యలపై స్పందించి వికారాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం

ఢిల్లీలో అక్రమ అరెస్టును ఆపాలి

- బిజెపి మతతత్వపు రాజకీయం నశించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్ డిమాండ్

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11 : ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం వేడెక్కింది,ఢిల్లీలో శాంతియుతంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామ చేయాలని ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులను, యువజన, విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఆదివారం ఇబ్రహీంపట్నంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ,ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎంఏ బేబీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, అరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి ఇతర కేంద్ర కమిటీ సభ్యులను,యువజన,విద్యార్థి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు సరైనది కాదన్నారు.సిపిఎం కేంద్ర కార్యాలయాలపై పోలీసులు దాడి చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. జ్ఞానేష్ కుమార్ మోడీకి ఒక ఏజెంట్ గా వ్యవరిస్తున్నారని విమర్శించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు.బిజెపి వ్యతిరేకంగా ఉన్నారని సాకుతో ముస్లిం, క్రిస్టియన్స్, దళితులు, గిరిజనులు,బలహీన వర్గాల ఓట్లను దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను రద్దు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దుర్మార్గపు చర్యకు నిరసనగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జ్ఞానేష్ కుమార్ తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడాలి. లేని పక్షంలో ఎన్నికల కమిషనర్ తో పాటు మోడీ కూడా రాజీనామా చేయాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గరాములు, జగన్, అంజయ్య,గోరెంకల నర్సింహ, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, సీపీఎం నాయకులు ఆమనగంటి వెంకటేష్, ప్రభుదాసు, ప్రకాష్ కరత్, మహేష్, సాయికుమార్, విజయ్, యాదగిరి, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రుల్లో భాగంగా వెల్జాల్ లో అటుకుల బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ సంబరాలను వీచించిన వానరాశి వెంకటేష్

ఉద్యమపోరు, తలకొండపల్లి, అక్టోబర్ 11 : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సోమవారం దేవీ నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు అటుకులు బతుకమ్మ వేడుకలను వీక్షించిన సర్పంచ్ తనయుడు వానరాసి వెంకటేష్, మాట్లాడుతూ.. వెల్జాల్ గ్రామం ప్రకృతి అందాలతో పరవశించిపోయింది.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దం, ప్రకృతిని దైవంగా పూజించే విశిష్టమైన బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం వేడుకలు గ్రామంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.తీరొక్క పూలతో కొలువైన గౌరమ్మను పూజించేందుకు పల్లె గుండె ఉప్పొంగింది.భక్తిశ్రద్ధలతో బతుకమ్మల తయారీ తీరైన గునుగు, తంగేడు, చామంతి, బంతి పూలను సేకరించి, మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చారు.సాయంత్రం వేళ గ్రామ చౌరస్తాకు బతుకమ్మలను చేర్చడంతో ఆ ప్రాంతమంతా రంగు రంగుల పూలవనంగా మారింది. గౌరమ్మను సాక్షాత్తూ తమ ఇంటి ఆడపడుచుగా భావించి మహిళలు పూజలు నిర్వహించారని,ఆకట్టుకున్న ఆటపాటలుఈ వేడుకల్లో గ్రామ ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బతుకమ్మల చుట్టూ తిరుగుతూ,చప్పట్లు కొడుతూ వారు పాడిన సాంప్రదాయ బతుకమ్మ పాటలు, ఆడిన ఆటలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశాయి. ఉయ్యాల పాటలు, కోలాటాలతో వెల్జాల్ వీధులు మార్మోగాయి. ప్రకృతిని, ఆడపిల్లను గౌరవించే ఈ మహోత్సవంలో పాల్గొనడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా మహిళలు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ గుప్తా, తమ్మాలి జగ్గేయ్య,పొదుటూరు లలిత, తులసి, వరలక్ష్మి ,యాదమ్మ, శోభ, మంజుల, మౌనిక, సులోచన, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి

ఉద్యమపోరు, హయత్ నగర్, అక్టోబర్ 11 తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లోని మహా గాయత్రి కాలనీలో నిర్వహించిన తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని అన్నారు.మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఇలాంటి గొప్ప పండుగలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మహా గాయత్రి కాలనీ అధ్యక్షులు దేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి మాలిగ లింగం కురుమ, గౌరవ అధ్యక్షులు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు చుక్క రెడ్డి, మంగులాల్, బ్రహ్మం, రఘునాథ్ ప్రసాద్, ఉమాకాంత రావు, చిన్నకోటయ్య, వేణుగోపాల్ రెడి, నేరుడు రమేష్, ప్రవీణ్ రెడి, శంకర్ రాథోడ్ , సోమయాచారి, జిపీ ఆచార్య మరియు మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యంలో

- దుర్గాదేవి.విగ్రహప్రతిష్ట దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- దుర్గాదేవికి ప్రత్యేకపూజలు
- గ్రామ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్
- వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్
- గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు గ్రామ పెద్దలు

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 : మంచాల మండలం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలోని వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహప్రతిష్ట డప్పుచప్పులతో దుర్గాదేవి చీర,ముక్కుపుడక, ఊరేగింపుగా వేణుగోపాలస్వామి భజన మండలి మండపం వద్దకు తీసుకొచ్చి దుర్గాదేవిని అలంకరించి అంగరంగ వైభవంగా దుర్గాదేవి విగ్రహప్రతిష్ట పూజాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ వార్డు సభ్యులు మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య వైయస్సార్ మాధగోనీ జంగయ్యగౌడ్ దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఈకార్యక్రమంలో వేణుగోపాలస్వామి భజన మండలి సభ్యులు యువకులు భక్తులు గ్రామపెద్దలు పెద్దవిత్తున పాల్గొని దుర్గామాతను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

27 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక.

ఉద్యమపోరు, గుర్రంపోడు, అక్టోబర్ 11 : గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998– 99 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులకు సాదర స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు గత స్మృతులను నెమరు వేసుకున్నారు.అలనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు.పూర్వ విద్యార్థుల గత స్మృతులతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ కుమార్ రావు,ముషం యాదగిరి,సత్యనారాయణ రెడ్డి,చింతరెడ్డి కృష్ణారెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చింత రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ముశం సుప్రీత,మల్లికార్జున్, పూర్వ విద్యార్థులు నల్ల రమేష్,షేక్ సయ్యద్, వనమాల మహేందర్,రావుల సైదులు గౌడ్,చాంద్ పాషా, నరసింహ,ఏజాస్,జాల యాదయ్య,సంతోష్,ముడుసు కొండలు,శేఖర్,ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్లలో ఎంగిలి పూలబతు కమ్మ సంబరాలు

- గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్
- ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ పాలకవర్గ సభ్యులు

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 : మంచాల మండలం ఎంగిలి పువ్వుల బతకమ్మ పండగ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో శనివారం రాత్రి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతకమ్మలకు పూజలు చేసిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటిశోభాకుమార్, ఉ ప స ర ్పంచ్ నుకంరాజు ముదిరాజ్, గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు. గ్రామంలో బొడ్రాయి వద్ద మేజర్ పద్మపాణి ఆచార్యయూత్ అసోసియేషన్ వద్ద విశ్వకర్మ సంఘం వద్ద,కురుమ సంఘం వద్ద, వేణుగోపాలస్వామి భజన మండలి మడపం వద్ద, శ్రీచైతన్యయూత్ వద్ద మణికంఠయూత్ వద్ద బ్యాంకాలనీ దగ్గర సుందరయ్యనగర్ కాలనీలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు పెట్టి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు, ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్,వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజాగళం దామర భూపాల్,మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మందమాధవి మాడు గుల బాలమని కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య,లాలగారి మణెమ్మ,ఇందిరమ్మ కమిటీసభ్యురాలు మార.బౌరమ్మ మహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు విజయవంతంచేశారు.

Printed, Published and Owned by Bandari Srujana, on behalf of Sri Venkateswara Printing Solutions, Editor - Bandari Sumanth, is responsible for news selection under PRB act prgi.gov.in RNI.TGTEL/26/A7716, # 19-212/3-3A, Narsampet, Warangal, Telangana, India - 506132, Cell : 7569337969 Email:udyamaporu@gmail.com